




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శుక్రవారం 4 జులై 2025 పేజీలు 8



# నేతన్నకు నేటికీ అందని

## త్రీఫ్ట్ ఫండ్, ఉచిత కరెంట్

### చేనేతను దత్తత తీసుకుంటానన్న లోకేష్, పవన్ ఎక్కడ?

**పెడన, మేజర్ న్యూస్ :** రెక్క ఆడితే గాని డొక్కా ఆడని చేనేత కార్మికుల బతుకులు రోజురోజుకీ చిద్రమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, త్రీప్టుఫండ్ సాయం వెంటనే అందిస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని ఇప్పుడు హామీలు ఎక్కడికి వెళ్లాయని చేనేత కార్మికులు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అంతేకాక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేనేతను దత్తత తీసుకుంటామని ప్రహల్బాలు పలికారని కానీ నేటికీ అవి అమలు నోచుకోలేదని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడు నెలలుగా త్రీఫ్ట్ ఫండ్ బకాయిలు అలాగే ఉన్నాయని అందని ద్రాక్ష పుల్లన లాగా ఇదిగో అంటున్నారని తప్ప కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా చేనేత సహకార సంఘాల పరిస్థితి మరి 2



## ఉన్నత ప్రమాణాలతో కూడిన రహదారిగా తీర్చిదిద్దాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**గన్నవరం, మేజర్ న్యూస్ :** గన్నవరం విమానాశ్రయం నుండి బుడమేరు వంతెన వరకు జాతీయ రహదారిలో గుంతలు లేకుండా సరిచేసి పచ్చదనం పెంపొందించి ఉన్నత ప్రమా ణాలతో కూడిన రహదారిగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ గన్నవరం విమా నాశ్రయం నుండి బుడమేరు వంతెన వరకు పలుమార్లు అటు ఇటు కాలినడకన తిరిగి రహదారి మిగతా 2లో

### కూటమి ప్రభుత్వంలో..

## దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమం



- కూటమి ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమం
- కంచికచర్లలో సుపరిపాలనలో తొలి అడుగులో ఎంపీ కేశినేని శివనాథ్
- ఎంపీ కేశినేని శివనాథ్ కు ఘన స్వాగతం పలికిన కంచికచర్ల ప్రజలు, టీడీపీ శ్రేణులు
- మోడల్ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రారంభోత్సవానికి వస్తానని హామీ
- రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు

వివరాలు 2 లో

- అబియన్స్‌లో మూడేళ్ల కాలపరిమితి జీవో
- పురపాలక శాఖ మంత్రి నారాయణను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మెప్మా ఆర్పీలు
- ప్రభుత్వ నిర్ణయంతో ఆర్పీల్లో ఆనందోత్సాహాలు 7



## మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కు ప్రభుత్వం వరం



### పారిశ్రామికాభివృద్ధిలో

## ఏపీని అగ్రపథాన నిలుపుదాం

- ఇండస్ట్రియల్, ఎంఎస్ఎంఈ, టూరిజం పాలసీలు ప్రకటించాం
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- నాడు ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి.. నేడు ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త లక్ష్యం
- ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్దాం
- ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కర్టన్ రైజర్స్ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## నేతన్నకు నేటికీ అందని త్రిఫ్ట్ ఫండ్, ఉచిత కరెంట్

దయనీయంగా మారుతుందని ప్రభుత్వం వెంటనే ఆదుకోకపోతే నష్టాలు ఆకు వెళ్లే పరిస్థితి ఉందని సహకార సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాయా అమలు ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం పథకం ద్వారా 24 వేల రూపాయల ఆర్థిక సహాయం అందేదని అది కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కార్మికులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పథకాలు లేకపోయినా కనీసం రావలసిన బకాయిలు కూడా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చెబుతున్నారు. అంతేకాక చేనేత వస్త్రాలపై 5% జీఎస్టీ కూడా కొంతమందికి లాభదాయకంగా ఉన్న మరి కొంతమందికి భారంగా మారుతుందని ఈ జీఎస్టీ వల్ల చీర ధరలు పెరగడంతో వినియోగదారులు మగ్గు చూపించడం తగ్గుతుందని కార్మికులు వ్యాపారస్తులు అంటున్నారు. ప్రతి చేనేత వస్త్రం పై జీఎస్టీ విధించడం వల్ల ఇటు రాష్ట్రానికి అటు కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని అటువంటి చేనేతను ఆదుకునే అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతైనా ఉందని కార్మికులు గుర్తు చేస్తున్నారు. దేశంలో వ్యవసాయం తర్వాత పెద్ద వృత్తి చేతివృత్తులలో ఒకటైన చేనేత పరిశ్రమ అని అటువంటి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ స్కీము లాంటి వసతులు కల్పించాలని కార్మికులు కోరుతున్నారు. అంతేగాక ప్రతి చేనేత కార్మికులకు గుర్తింపు పొందిన కార్మికులకు 40 సంవత్సరాల నుండి పెన్షన్ వచ్చే ఏర్పాటు కూడా ప్రభుత్వాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక ప్రతి ఏడాది ప్రభుత్వం చేనేత వస్త్రాలకు నిధులు కేటాయించి భారీగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని చేతి వృత్తి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ, అరుదైన చేనేత వస్త్ర కళను బ్రతికించేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉన్నత ప్రమాణాలతో కూడిన రహదారిగా తీర్చిదిద్దాలి

మార్గంలో ఉన్న పగుళ్లను, గుంతలను గుర్తించి వెంటనే వాటిని పూడ్చి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రహదారి మార్గంలో ఇరువైపులా కుండీలలో మొక్కలను ఏర్పాటు చేసి పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలని సూచించారు. దెబ్బతిన్న కుండీలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. రహదారి వైపుకు విస్తరించి ఉన్న పొదలను తొలగించాలని, పనిచేయని వీధిదీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ దీపాలను వేసి అన్ని దీపాలు వెలిగేలా చూడాలన్నారు. రహదారి మార్గంలో డివైడర్ ల వద్ద చెత్తాచెదారాలను తొలగించి శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయం నుండి బయటకు వచ్చాక పచ్చదనం పెంపొందించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అమరావతి అభివృద్ధి సంస్థ అధికారులతో కలసి ఎక్కడ ఏమి అంతరాలు ఉన్న వాటిని గుర్తించి విరివిగా మొక్కలు పెంచుటకు విస్తృతంగా పర్యటించామన్నారు. జాతీయ రహదారిలో వీధి దీపాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా గమనించామని, గుంతలు, పగుళ్లు ఉన్నాయా లేదా ఆరా తీశామని వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు చూపించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించామన్నారు. ఈ రహదారిని ఉన్నత ప్రమాణాలతో కూడిన జాతీయ రహదారిగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అమరావతి అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి, జాతీయ రహదారి పీడీ విద్యాసాగర్, గన్నవరం తహసిల్దారు శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత, తదితర అధికారులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గోపు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు పంచాయితీలోని గణపాబత్తుల కానూరు గ్రామం లోని కొత్త ఇండ్లలో పంట కాలువకి 5 లక్షల రూపాయిల 15 ఫైనాన్స్ నిధులతో మంజూరు అయినట్టువంటి ట్రాక్టర్, పశువులు వెళ్ళుటకు ర్యాంప్,మహిళలు బట్టలు ఉతుకుట కొరకు మెట్లు మొదలగు పనులకి కృష్ణజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి ,పనులు ప్రారంభించారు. ఆనంతరం గోపు సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 15 ఫైనాన్స్ నిధులు ప్రతి పంచాయితీకి విడులచేసిందని, గత ప్రభుత్వం 14,15 ఫైనాన్స్ నిధులని విడుదల చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర రావు ,జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , చెక్క ఏడుకొండలు , బొమ్మిడి పెద ఏడుకొండలు ,పీత రాము ,బొలిశెట్టి నాని , వంక కాశీ, జొన్నల నాగమల్లేశ్వరి రావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమం





**కంచికచర్ల మేజర్ న్యూస్ :** వైసిపి పాలనలో అథోగతి పాలైన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అమలు చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రెండవ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మోడల్ కాలనీలో గురువారం నిర్వహించారు. నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్య బోస్, టిడిపి కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, టిడిపి కంచికచర్ల పట్టణ అధ్యక్షుడు వేమా వెంకటరావు నందిగామ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాములతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఎంపీ కేశినేని శివనాథ్ కి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు. మోడల్ కాలనీలో వాటర్ ట్యాంక్ లేక తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బంది ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి రాగా..త్వరలో వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రారంభోత్సవం చేయటానికి వస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజల సంతృప్తే ముఖ్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆనందంగా వుందన్నారు. గత ఏడాది కాలంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ అందుతున్నాయా లేదా, సంక్షేమ పథకాల అమల్లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు వున్నాయా అనే విషయాలు స్వయంగా పరిశీలించి, ఆ సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం రూపొందించారని తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి రాగానే రూ.3 వేలుగా పెన్షన్ ను వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేలు అందిస్తున్నామని...దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలు, పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు అందిస్తూ వారి కళ్లలో సీఎం చంద్రబాబు నాయుడు ఆనందం నింపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు రూ.5లకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేస్తే...సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పునరుద్దరించినట్లు తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నాడన్నారు. అలాగే మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండటంతో మహిళలకు ఆర్థికంగా కొంత వెసులు బాటు కలిగిందన్నారు.. తల్లికివందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి పదిహేను వేల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు వుంటే అంత మందికి పదిహేను వేల రూపాయల చొప్పున ఇవ్వటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా వున్నారని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్నసంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు ఇవ్వటంతోపాటు, సూపర్ సిక్స్ పథకాలు తర్వగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, ఇందువల్ల ఆటో డ్రైవర్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా వుండేందుకు ఆగస్టు 14వ తేదీ పదిహేను వేల రూపాయలు ఆటో డ్రైవర్లకు అందించనున్నట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగ భృతి కూడా నిరుద్యోగులకు అందించేందుకు డేటా సేకరణ పూర్తి అయిందని, మరో మూడు నెలల్లో నిరుద్యోగ భృతి అందించటానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. పీ 4 లింక్ ద్వారా ప్రతి నెల మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఈ నెలాఖరులో అన్నదాత సుఖీభవ పథకం రైతులకు రూ.20 వేలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యం కు 24 గంటల్లో డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ చేసిన ఘనత ఎన్డీయే కూటమి సొంతమన్నారు. ఇక మామిడి రైతులు, మిర్చి రైతులు, గిట్టుబాట ధర కల్పించటంతోపాటు, టుబాకో రైతుల నుంచి పోగాకు ప్రభుత్వమే కొనుగోలు చేసి గొడౌన్లలో పెట్టుకోవటం జరిగిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఇప్పటికే పరిశ్రమల స్థాపన కోసం ఆరు లక్షల కోట్లు రూపాయాల పెట్టుబడులు వైజాగ్ కి రావటం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య అమెరికా నుంచి రాగానే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి యసగాల నూకాలమ్మ, పెండ్యాల గ్రామ సర్పంచ్ షబ్బీర్, పెరికలపాడు గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక, టిడిపి సీనియర్ నాయకులు గుత్తా రత్నం, నన్నపనేని లక్ష్మీనారాయణ, నన్నపనేని నరసింహారావు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నాయుని సతీష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, జిల్లా ఐ.టి.డి.పి అధ్యక్షుడు చిరుమామిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికాభివృద్ధిలో ఏపీని అగ్రపథాన నిలుపుదాం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఉన్న అవకాశాలను, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2025 కర్టన్ రైజర్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించేలా ఏపీ ఛాంబర్స్ చేస్తున్న కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ పనితీరు కనబర్చిన పారిశ్రామిక వేత్తలకు అవార్డులు ఇవ్వడం ద్వారా కొత్త వారిలో ఉత్సాహం పెరుగుతుంది. ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న వారిలో పోటీ తత్వం పెరిగి పారిశ్రామిక రంగం అభివృద్ధికి దోహదపడుతుంది. పరిశ్రమల ఏర్పాటుకు, పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఇప్పటికే ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, టూరిజం పాలసీ ప్రకటించాం. అదే సమయంలో టూరిజంకు ఇండస్ట్రియల్ స్టేటస్ ఇవ్వడం ద్వారా పెట్టుబడి కోసం ముందుకు వచ్చేవారికి బ్యాంకర్ల నుండి కూడా సంపూర్ణ సహకారం లభిస్తోందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఇండస్ట్రియల్ పార్కుల్ని అభివృద్ధి చేస్తున్నాం. పారిశ్రామిక రంగంలోనే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం.ఒకప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఐటీని ప్రమోట్ చేస్తే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఎద్దేవా చేశారు. కానీ, ఇప్పుడు ప్రపంచంలోని ప్రసిద్ధ ఐటీ కంపెనీల్లో తెలుగువారిదే హవా అన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేస్తున్నారు. అమరావతిని ప్రపంచానికి కేంద్రంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారు. విజన్ 2047 ప్రకటించి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలిపేలా ప్రణాళికలు రచించడం జరిగింది. గతంలో వైసీపీ విధానంతో రాష్ట్రంలో అనేక రకాల పెట్టుబడులు తీసుకొచ్చారు. అనితర సాధ్యమైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పుడు పీ4 విధానాన్ని ప్రకటించి.. పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయాలని చూస్తున్నాం. ఏపీ ఛాంబర్స్ అమలు చేస్తున్నకార్యక్రమాలతో యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు అవకాశాలు మెరుగుపడుతున్నాయి. మన రాష్ట్రంలో అపారమైన అవకాశాలున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రపంచ స్థాయిలో అవకాశాలను అందుకోవచ్చు.

బందరు పోర్టు కోసం చేసిన పోరాటాలకు త్వరలోనే ప్రతిఫలం లభించబోతోంది. పోర్టును పూర్తి చేసి ఆ ప్రాంతంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం. బందరు పోర్టు సమీపంలో క్రిటికల్ మినరల్స్ పార్కు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం. అందుకోసం 7 వేల ఎకరాలను సమీకరిస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని రకాలుగా సహకారం అందిస్తోంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలను, తోడ్పాటును సద్వినియోగం చేసుకుని యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు అడుగులు వేయాలని, ఈ విషయంలో ఏపీ ఛాంబర్స్ సహకారం అత్యంత కీలకంగా నిలుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# భారత రైతుల కోసం అగ్రికల్చర్ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిన ఆర్థివో



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నగరంలో ఓ హోటల్ లో భారత వ్యసాయ రంగాన్ని మెరుగుపరచే దృఢ సంకల్పంతో భారతీయ మల్టీనేషనల్ కంపెనీ ఆర్థివో, ఆగ్రో కెమికల్ రంగంలో బీ2సీ విభాగంలో తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్థివో క్రాప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈపెన్–డైరెక్టర్ జోబి, ఆర్థివో క్రాప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ ఎస్. రాధాకృష్ణన్, సేల్స్ & మార్కెటింగ్ – ఇండియా వైస్ ప్రెసిడెంట్ మలకజప్ప సరవాడ, సేల్స్ & మార్కెటింగ్–సౌత్ జీఎం చంద్రశేఖర్ నాగతన్, సేల్స్ & మార్కెటింగ్ ఇన్ ఛార్జ్–కోస్తా ఆంధ్రప్రదేశ్ వీర నారాయణ తదితరులు పాల్గొన్నారు. 1992 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ట్యాగ్రోస్ కు ఇది 100% అనుబంధ సంస్థ ట్యాగ్రోస్ బీ2బీ విభాగంలో జపాన్, అమెరికా సహా అనేక ఎంయన్సీలకు సేవలు అందిస్తోంది. నాలుగు అత్యాధునిక తయారీ యూనిట్లు, పూర్తిగా బ్యాక్వర్డ్ ఇంటిగ్రేషన్ తో ఆర్థివో నాణ్యత, విశ్వసనీయత పరంగా ఉత్తమ ప్రమాణాలు పాటిస్తోంది. ఇప్పుడు భారత్ కోసం భారత్లో లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఆర్జివో. భారత రైతులకు ఎగుమతి ప్రమాణాల క్రాప్ ప్రొటెక్షన్, పోషకాహార ఉత్పత్తులు అందించడమే ఆర్థివో ముఖ్య లక్ష్యం. వ్యవసాయంలో ఉత్పాదకత, స్థిరత్వం, లాభదాయకతను పెంచడం కోసం ఆర్థివో కట్టుబడి ఉంది. ఆర్థివో పోర్ట్ఫోలియోలో హెర్బిసైడ్లు ఇన్సెక్టిసైడ్లు ఫంగిసైడ్లు క్రాప్ న్యూట్రిషియన్ సొల్యూషన్స్ ఉన్నాయి. ఇవి అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయబడి, వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు వంటి భారతీయ పంటలకు ప్రత్యేకంగా అనుకూలంగా రూపకల్పన చేయబడ్డాయి. దేశ వ్యాప్తంగా విస్తరణ వ్యూహం: ఆర్థివో తన కార్యకలాపాలను రెండు దశల్లో విస్తరించనుంది. దశ 1: ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ & ఉత్తరాఖండ్, దశ 2: తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, హర్యానా, రాజస్తాన్, బీహార్, పశ్చిమ బెంగాల్. ఈ వ్యూహాత్మక విస్తరణ ద్వారా, శాస్త్రీయ ఆవిష్కరణలు, స్థానిక మద్దతుతో ఆర్జివో గ్రామీణ వ్యవసాయం

# కూటమి పాలనలో ప్రశాతంగా సాగుతున్న ప్రజా జీవనం

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం రాణిగారితోట 18వ డివిజన్ 199వ బూత్ పరిధిలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కుటుంబ వివరాలు ప్రభుత్వం ఆయా కుటుంబాలకు ఇస్తున్న పథకాలను, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్లో అప్లోడ్ చేశారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తూర్పు నియోజకవర్గంలో ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారన్నారు. ప్రజల సమస్యలకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సత్వరమే పరిష్కార మార్గాలు చూపుతున్నారని, ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా కూటమి నాయకులు పనులు చేస్తున్నారని గద్దె క్రాంతి తెలిపారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కాబోతోందన్నారు. రాణిగారితోటకు ప్రధాన సమస్యగా ఉన్న ట్రంక్



లైన్ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభించారని, త్వరగా పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 199 బూత్ కన్వీనర్ కొమ్మెర శ్రీనివాస్, మైలామూరి పీరుబాబు, కొక్కెర తిరుపతయ్య, వేముల వాసు తారక్, పగడాల వెంకటేశ్వర రెడ్డి, రాయవరపు అశోక్, విజయ్, మర్రి రమణ, కళ్యాణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తారు రోడ్డుకు శంకుస్థాపన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ వాసులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బస్ డిపో నుండి లంకమ్మ మాన్యం వంతెన వరకు గల రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.76 లక్షలతో అవనిగడ్డలోని ఆర్టీసీ డిపో నుంచి ఏఎస్ఆర్ మండపం వరకు 1,040 మీటర్ల నూతన తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.3.16 కోట్లతో ఆరు కిలోమీటర్లు తారు రోడ్లు నిర్మిస్తుండగా, ఉపాధి హామీ నిధులతో ఇప్పటికే నియోజకవర్గంలో రూ.32.24 కోట్లతో 46.785 కిలోమీటర్ల మేర 522 సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. వీటిలో అవనిగడ్డ మండలంలో రూ.5.94 కోట్లతో తొమ్మిది కిలోమీటర్ల మేర 111 సీసీ రోడ్లు, అవనిగడ్డ గ్రామంలో రూ.2,19,70,000లతో 3.6 కిలోమీటర్ల మేర 36 సీసీ రోడ్లు నిర్మించినట్లు వివరించారు.

నియోజకవర్గంలో అన్ని ప్రధాన రహదారులు అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, ఎంపీడీఓ మరియాదేవి, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎంపీటీసీ సభ్యులు శివరావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, రెడ్రౌతు కృష్ణబాబు, ఘంటసాల రాజ మోహనరావు (కన్నయ్య), బండే రాఘవ, యలవర్తి నాగ మునేశ్వరరావు (చిన్నా), గరికపాటి హరిబాబు, గరికపాటి శ్రీనివాసరావు, ముళ్లపూడి శ్రీనివాసరావు, అడపా వెంకటేశ్వరరావు, కమ్మిలి సాయి భార్గవ, బడే సుబ్బారావు, తోట కృష్ణాంజనేయులు, విశ్వనాధపల్లి పాప, షేక్ బాబావలి, షేక్ మొగల్ మురాద్ బేగ్, దామెర్ల సతీష్, పీఆర్ ఏఈఈ బ్రహ్మానందబాబు, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, కూటమి కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. బొప్పన భాను, తోట గణేష్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస సమితి కార్యదర్శి లంకే యుగంధర్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, మండల ఉపాధ్యక్షులు తుంగల నరేష్, కూటమి నాయకులు గుడివాక






## దక్షిణ భారతదేశంలో టొయోటా సర్వీస్ క్యాంపెయిన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సర్వీస్, టైర్లు, ఉపకరణాలు, మరిన్నింటిపై అద్భుతమైన ఆఫర్లతో టొయోటా తమ 'అద్భుతమైన టొయోటా సర్వీస్ క్యాంపెయిన్'ను తీసుకురావటం ద్వారా మరింత విలువను జోడిస్తోంది. దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్షిప్లలో ప్రారంభమైన ఈ కార్యక్రమం, వర్షాలకు మీ వాహనాన్ని సిద్ధం చేయడం, ఇంటీరియర్లను రిఫ్రెష్ చేయడం, టైర్, బ్యాటరీ తనిఖీలతో సజావుగా ప్రయాణించేలా చూసుకోవడం ద్వారా మిమ్మల్ని ఈ వర్షాకాలంలో రోడ్డుపై సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించటానికి తోడ్పడుతుంది. టైర్, బ్యాటరీ పరీక్షతో 20–పాయింట్ల ఉచిత వాహన తనిఖీ, లేబర్ ఛార్జీలపై 10 శాతం వరకు తగ్గింపు, టి గ్లోస్ మాన్సూన్ కేర్ ప్యాకేజీపై 10 శాతం తగ్గింపు, ఇంటీరియర్ క్లీనింగ్, విండ్షీల్డ్ పాలిష్, హెడ్ల్యాంప్ పునరుద్ధరణ, వాసన తటస్థీకరణను ఈ క్యాంపెయిన్ కలిగి ఉంటుంది. వర్షాకాలంలో సరైన దృశ్యమానత, పరిశుభ్రత, సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది, టైర్లు, బ్యాటరీలపై ఆకర్షణీయమైన ఆఫర్లు లభిస్తాయి. ఈ కార్యక్రమం దక్షిణ భారతదేశంలో ఈ నెలాఖరు వరకు కొనసాగుతుంది.

## అక్రమ పొగాకు వాణిజ్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే తన నిబద్ధతను పునరుద్ఘాటించిన పీఎంఐ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్.(పీఎంఐ) ఇండియా అనుబంధ సంస్థ, ఐపీఎం ఇండియా, ప్రపంచ నకిలీ ఉత్పత్తుల నిరోధక దినోత్సవం నాడు ఆదాయ నష్టాన్ని నివారించేందుకు, అనధికారిక ఆర్థిక వ్యవస్థను ఎదుర్కొనేందుకు, ఉత్పత్తి సమగ్రతను కాపాడటానికి తన ప్రయత్నాలను మూడు రెట్లు చేస్తూ, అక్రమ పొగాకు సంబంధాన్ని విచ్ఛిన్నం చేసేందుకు తన దృఢమైన నిబద్ధతకు కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేసింది. ప్యాక్–లెవల్ ట్రాక్ అండ్ ట్రేస్ ను అమలు చేయాలనే భారతదేశం ఇటీవలి మైలురాయి నిర్ణయానికి అనుగుణంగా, పీఎంఐ నిబద్ధత నియంత్రణ అమలును బలోపేతం చేసేందుకు, నకిలీ పొగాకు ఉత్పత్తులను సమగ్ర పద్ధతిలో ఎదుర్కొనేందుకు మరింత సహకారాన్ని అందించే భవిష్యత్తును ఇది సూచిస్తుంది. అక్రమ పొగాకు వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా అనధికారిక పొగాకు ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడంలో, ఉత్పత్తి సమగ్రతను కాపాడడంతో పాటు, పొగాకు రైతులకు మెరుగైన జీవనోపాధిని నిర్ధారించడంలో పీఎంఐ సహాయపడుతుంది. ఈ చర్య ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, గ్లోబల్ సౌత్కు నాయకత్వం వహించే భారతదేశం హోదాకు అనుగుణంగా ఉంటుంది.

## శ్రీ సత్యమ్మ తల్లి దేవస్థానంలో టెండర్ కం బహిరంగ వేలం

**నందిగామ, జులై 3, మేజర్ న్యూస్:** మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 7 తేదీసోమవారంఉదయం 11 గంటలకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు, ఆలయం వద్ద లడ్డు ప్రసాదం, బ్రహ్మోత్సవాలు పండుగలకు అవసరముకు కిరాణా సరుకులు, శానిటరీ సామాను సరుకులు వగైరా సరఫరా చేయుటకు జరుగు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాటలో ఆసక్తి గలవారు పాల్గొనాలని ఆలయ ఇన్చార్జి ఈవో పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు, మిగిలిన వివరాలకు ఆలయం వద్ద సంప్రదించాలని ఈవో కోరారు.

Roc.No.832/2022/A1,

**జగ్గయ్యపేట పురపాలక సంఘు కార్యాలయము,**

ది.03.07.2025

**బహిరంగ వేలం ప్రకటన**

జగ్గయ్యపేట పురపాలక సంఘంనకు చెందిన మొదలగు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపుల బహిరంగ వేలము ద్వారా లీజుకు ఇచ్చు నిమిత్తం పురపాలక సంఘు కార్యాలయ ఆవరణంలో కమిషనర్ గారిచే ది:16.07.2025 ఉదయం 11:00 గంటలకు నిర్వహించబడునని తెలియజేయడమైనది.

**బహిరంగ వేలములో పాల్గొను వారు ఈ దిగున నిబంధనలకు లోబడి పాల్గొనవలెను.**

| వ నెం<br>1 | వేలము పాట వివరములు<br>2 | వేలం ధరావత్తు<br>3 | సాల్వేన్సీ విలువ<br>4 |
|---|---|---|---|
| 1. | IDSMT Municipal Shopping Complex<br>First Floor - Shop No. 16,<br>Second Floor - Shop No.24 | Rs.1,00,000/- | Rs.3,00,000/-, 15 సం.ల EC దాఖలు పరచవలెను. |
| 2. | Dwacra Municipal Shopping Complex<br>Shop Nos: 4 & 7 | Rs.40,000/- | Rs.2,00,000/-, 15 సం.ల EC దాఖలు పరచవలెను. |
| 3. | Samineni Udayabhanu Municipal Shopping Complex<br>First Floor Shop No.5 | Rs.50,000/- | Rs.2,00,000/-, 15 సం.ల EC దాఖలు పరచవలెను. |

సదరు వేలం నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, రద్దు పరచుటకు గాని, తిరస్కరించుటకు గాని కమిషనర్, జగ్గయ్యపేట పురపాలక సంఘము వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కొరకు మున్సిపల్ రెవెన్యూ అధికారి /రెవెన్యూ ఇన్స్పెక్టరు వార్లను కార్యాలయ పని వేళల యందు సంప్రదింపులు జరపవసినదిగా తెలియచేయుడమైనది.

**సం/- కమిషనరు,**
**జగ్గయ్యపేట పురపాలకసంఘం.**



## గుడ్డేటి సుధాకర్ మృతి టీడీపీకి తీరనిలోటు : యార్లగడ్డ

**గన్నవరం,(ఉంగుటూరు) జూలై 3, మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులు గుడ్డేటి సుధాకర్ ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. టిడిపి నాయకులు సుధాకర్ వారం రోజుల క్రితం అనారోగ్యాని కి గురికాగా కుటుంబ సభ్యులు చిన్నఆవుటపల్లి వైద్యశాలలో చేర్పించి చికిత్సనందిస్తున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి గురువారం ఉదయం వైద్యశాలలో కన్నుమూశారు. సుధాకర్ మృతదేహాన్ని స్వగ్రామమైన ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామానికి తరలించారు. సుధాకర్ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు పొట్టిపాడు గ్రామానికి చేరుకుని సుధాకర్ మృదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధాకర్ కుటుంబ సభ్యులకు సానిభూతిని తెలిపి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసే సుధాకర్ ఆకస్మిక మరణం తనను కలచివేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన విజయం కోసం సుధాకర్ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. సుధాకర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు కొలుసు రవీంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈసరి రవికుమార్, అట్లూరి నాని, కడియాల బాబు, కుందేటి చంద్రశేఖర్, గండేపూడి నితీష్, బొప్పన హరికృష్ణ, కోనేరు సందీప్, పోతినేని రామకృష్ణ తదితరులు సుధాకర్ మృత్యానికి నివాళులర్పించారు.

## బదిలీపై వెలుతున్న కానిస్టేబుల్‌లకు సన్మానం



**నందిగామ, జూలై 3, మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై వెళున్న 6గురు కానిస్టేబుల్స్ కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసిపి తిలక్ సీఐ నాయుడు హాజరయ్యారు .గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో విధి నిర్వహణలో భాగంగా ఇన్నాళ్లుగా క్రమశిక్షణ బాధ్యతతో విధి నిర్వహణలో విశేష సేవలను అందించి బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్ల కు పుష్పగుచ్చాలతో శాలువాలతో సత్కరించారు. మరో స్టేషన్ పరిధిలో కూడా ప్రజలకు విశేష సేవలు అందించాలని ప్రజల, అధికారుల మన్నలను పొందాలని ఫ్రెండ్లీ పోలీసుగా ఉండాలని ఆకాంక్షించారు.

## గుడ్లవల్లేరు పంచాయతీ సందర్శించిన ఎంపిడిఓ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 03 :** పూర్తి అదనపు బాధ్యతలు తీసుకున్న గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్ తొలిసారి ప్రత్యేక అధికారిగా గురువారం గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, పంచాయతీ సిబ్బంది పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందచేసి ఎంపిడిఓ ఇమ్రాన్ ను స్వాగతించారు. అనంతరం పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓ ఇమ్రాన్ పంచాయతీ పరిపాలనా పరమైన మరియు పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా, ఇంటిపన్నుల వసూళ్లు, సంపద తయారీ కేంద్ర నిర్వహణ తదితర అంశాలపై కార్యదర్శి నరసింహారావు, సిబ్బందితో చర్చించి, తగు సూచనలు చేసారు. కార్యక్రమంలో పూర్ణచంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ దుర్గారావు, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, నాగరాజు, ఇంటిపన్ను గుమస్తాలు పవన్, హర్షిత, సువర్ణకుమారి, పంచాయతీ ఆపరేటర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నారు



**నందివాడ,మేజర్ న్యూస్:** ఆర్థిక సమస్యలు తలెత్తిన... సీఎం చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండలం శంకరపాడు గ్రామంలో గురువారం మధ్యాహ్నం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రాము....ప్రతి ఒక్కరితో మమేకమవుతూ,ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అంశాలను, రాబోవు రోజుల్లో చెయ్యబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే రాము ప్రజలకు వివరించారు. ముందుగా గ్రామంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.... మరియ మాత స్వరూపానికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం చేసిన మంచి పనులను వివరించే కరపత్రాలను ఎమ్మెల్యే రాము ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా. ప్రజలు తెలిపిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... హామీలను అమలు చేస్తూ సాగుతున్న సీఎం చంద్రబాబు సుపరిపాలనలో..... పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా పలు సంక్షేమ పథకాలను అమలు చేసే ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు దక్కిందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. టిడిపి నాయకులు ఉప్పల వెంకటేశ్వరరావు, ఆరెకపూడి రామశాస్త్రులు, కుర్మా శీను...అందుగుల ఏసుపాదం శంకరం పాడు గ్రామ టిడిపి నాయకులు బట్టు రవి కిషోర్, పందుల రాజారావు, ప్రదీప్ కుమార్, కంభం రమేష్, ఆర్ దావీదు, బట్టు ఆనందబాబు, బట్టు వెంకయ్య, పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే రాముతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## సాయి సమీరా హాస్పటల్‌లో క్షయ పై అవగాహన



**నందిగామ, జులై 3, మేజర్ న్యూస్:** పట్టణంలో శ్రీ సాయి సమీరా హాస్పిటల్‌లో టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ఈ సందర్భంగా క్షయ వ్యాధి యొక్క లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ టి ఈ పి స్టాఫ్,భవ్య హెల్త్ సర్వీస్ కోఆర్డినేటర్ నిర్వహించారు...

## మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దాం



**నందిగామ, జులై 3, మేజర్ న్యూస్ :** కోర్టు, పోలీసుల సమన్వయంతో జూలై 5వ తేదీన నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దామని నందిగామ అదనపు 16 వ అదనపు జిల్లా మరియు సెషన్ జడ్జి పి శ్రీనివాసరావు అన్నారు జులై 3 –25 గురువారం పోలీసులతో మెగా లోక్ అదాలత్ పై సమీక్ష జరిపారు. జులై 3 కోర్టు, పోలీసుల సమన్వయంతోఇ నెల 5వ తేదీన నిర్వహించే మెగా లోక్అదాలత్ ను విజయవంతం చేద్దామని నందిగామ 16 వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయాధికారి న్యాయమూర్తి పి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పోలీసులతో మెగా లోక్ అదాలత్ పై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా న్యాయాధికారి స్టేషనలవారీగా ఉన్న పెండింగ్ కేసులపై ఆరాతీశారు. వీటిలో రాజీకి వచ్చే కేసులన్నీ లోక్అదాలతలో పరిష్కరించాలన్నారు. దీర్ఘకాలంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా చితికిపోయిన ఇరువర్గాల కక్షిదారులను పిలిపించి వారితో మాట్లాడి పరిష్కారానికి మార్గం చూపాలన్నారు. చిన్నపాటి తగాదాలు, ఆర్థిక లావాదేవీలు, భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, భూతగాదాల కేసులను పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. 16 వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి, పి శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది టీ వీ ఎస్ శర్మ నందిగామ పట్టణ సి ఐ వై వి వి ఎల్ నాయుడు పట్టణ రూరల్ సిఐ డి చవాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**పామర్రు జులై 3 మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు 21,29,295 రూపాయల చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలుషితమవుతున్న కృష్ణా నది జలాలు



**నాగాయలంక జులై 3 మేజర్ న్యూస్:** నాగాయలంక మండలం నాగాయిలంక గ్రామపంచాయతీ పరిధిలో పవిత్ర కృష్ణానది ఒడ్డున గ్రామాల్లో కల చేత్తను ప్లాస్టిక్ వ్యర్థాలు తీసుకొని సమీపంలో వెయుట చేత సమీప ప్రాంత ప్రజలు దుర్వాసనతో బాధపడుతున్నారు సమీప ప్రాంతనివాసస్తులు ఎన్ని మార్లు గ్రామపంచాయతీ అధికారి మండల రెవిన్యూ అధికారి మండల డెవలప్మెంట్ ఆఫీసర్ వద్ద వాసనతో ఇంటి ఆవరణలో ఉండలేకపోతున్నామని ప్రాధేయ పడుచూ బాధలు వ్యక్తపర్చిన బాధలు తొలుగుటలేదు. వర్షాకాలం కావడంతో వాసన ఇంకా ఎక్కువగా వచ్చుచున్నది నదీ జలాలు పూర్తిగా కలుషితం అవుతున్నవి ముందు రోజులలో వరదలు వచ్చే ప్రమాదము ఉన్నది వరద ప్రవాహం చేత నదీ జలాలు కలుషితము అవును చెత్త ‘అంతయు నదిలో కలియుట చేత ఒకచోటగా పేరుకుపోయి దాని ప్రభావంతో మత్స్య సంపదకు పర్యావరణ పరిరక్షణకు ఆటంకం కలుగును పర్యావరణము పూర్తిగా దెబ్బతినును కృష్ణానది బంగాళాఖాతంలో కలియు ప్రదేశము అగుట చేత ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పెరిగిపోయి ప్లాస్టిక్ వ్యర్థాలు తగులబెట్టుట చేత వృక్షాలు వాటి బారినబడి వృక్ష సంపద నశించి పోవుతున్నది కృష్ణా నదిలో తమవంతుగా నాగాయలంక గ్రామపంచాయతీ సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ వ్యర్థాలను కృష్ణా నది సమీపంలో ఒడ్డున వెయ్యకుండా వాటిని ధ్వంసం చేయకుండా గ్రామములో కల గ్రామ చివరన ఉన్నటువంటి గవర్నమెంట్ భూమిలో వేసేదరని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**పెడన, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే సుపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమం అని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మండల పరిధి కోడూరు గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత ఇంటింటికి తిరిగి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ పెడన నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, పోలింగ్ బూత్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని వివరిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శలపాటి ప్రసాదు, ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదు, జడ్పిటిసి అర్జా నగేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, ప్రజలు పాల్గొన్నారు.

# మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కు ప్రభుత్వం వరం

**అబియన్స్‌లో మూడేళ్ల కాలపరిమితి జీవో**

**పురపాలక శాఖ మంత్రి నారాయణను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మెప్మా ఆర్పీలు**

**ప్రభుత్వ నిర్ణయంతో ఆర్పీల్లో ఆనందోత్సాహాలు**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** పేదలు, నిరుపేదల ఆదాయాన్ని డబుల్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్త రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సీఆర్డీఏ ఆఫీసు వద్ద మంత్రి పొంగూరు నారాయణను గురువారం రాత్రి మెమో అబియెన్స్ చేయడంపై కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో గల మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) ఆదాయం ఎంతో మెరుగ్గా ఉందన్నారు. ఆర్పీల ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వారు వ్యాపార వేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం ఇసుక రీచ్ లను కూడా వారికి అందించిందన్నారు. సాంకేతిక ఇబ్బందులు వల్ల కొద్ది రోజులే అమలు చేయగలిగామన్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా వీరిని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీలు ఎవరైనా మూడేళ్ల వరకే పనిచేయాలనే గత ప్రభుత్వం విధించిన అత్యంత ప్రమాదకరమైన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం అబియెన్స్ లో పెట్టిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులను అబియెన్స్ లో పెడుతూ పట్టణాభివృద్ధి శాఖ మెమో ను జారీ చేసిందన్నారు.. ఇప్పటి వరకూ పని భద్రత లేదన్న భయంతో గడిపిన ఆర్పీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఆనందోత్సాహాలకు గురయ్యారన్నారు. ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పట్టణాల్లో ఉన్న పొదుపు సంఘాల్లో మహిళల ఆర్థికాభివృద్ధిలో మెరుగైన పనితీరు, ఫలితాలు చూపిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్పీలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్పీలు మూడు సంవత్సరాల వరకే చేయాలన్న నిబంధన పెట్టి ఇబ్బందులు పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆ ఉత్తర్వులను అబియన్స్ చేసి వారి జీవితాలకు భరోసా కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎమ్ డి శ్రీ తేజ్ భరత్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సంపత్, ఆర్పీ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరలు ఉన్నారు.

# 'మేడ్ ఇన్ ఇండియా' సర్జికల్ రోబోట్ యాత్ర ప్రారంభం

**ఎస్ఎస్ఐ మంత్రం మొదటి దశలో రాజస్థాన్‌లో 1500 కిలోమీటర్లు**



విజయవాడ, జులై 3, మేజర్ న్యూస్ : ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఆధ్వర్యంలో గురుగ్రామ్లోని ప్రధాన కార్యాలయం నుంచి 'మేడ్ ఇన్ ఇండియా' ఎస్ఎస్ఐ మంత్రం సర్జికల్ రోబోట్ యాత్రను ప్రారంభించింది. ఈ యాత్రను హర్యానా ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి రావ్ నర్బీర్ సింగ్ ప్రారంభించారు. దేశంలో మొదటి సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ఎస్ఎస్ఐ మంత్రాను ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ రూపొందించింది. దేశంలోనే మొట్టమొదటి మొబైల్ రోబోటిక్ శస్త్రచికిత్స శిక్షణ, ప్రదర్శన యూనిట్ ను అందుబాటులోకి తెచ్చారు. ఈ వినూత్నమైన 'టెలిసర్జరీ - ఆన్ - వీల్స్' ఆధునిక సర్జికల్ సాంకేతికతను, శిక్షణ అవకాశాలను హాస్పిటల్స్, వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్తోంది. ఇది కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడమే కాకుండా, వైద్య నిపుణులకు శస్త్రచికిత్సలో నైపుణ్యం పెంచేందుకు ఒక అరుదైన అవకాశం. మొదటి దశ యాత్ర జైపూర్లో ఉన్న ఎస్ఎంఎస్ మెడికల్ కాలేజ్‌లో ఆరంభమైంది. ఈ సందర్భంగా వైద్య నిపుణుల కోసం ప్రత్యక్ష ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ శిక్షణ సెషన్లు నిర్వహించారు. జులై 4వ తేదీ మధ్యాహ్నం తర్వాత ఈ యాత్ర ఎయిమ్స్ జోధ్‌పూర్కి చేరుకుంటుంది. జులై 6 వరకు జరిగే ఆర్యూహెచ్ఎస్ఓ సదస్సులో పాల్గొంటుంది. జులై 6వ తేదీ సాయంత్రం, మథురాదాస్ మథుర్ మెడికల్ కాలేజ్ (జోధ్‌పూర్) వైపు కొనసాగుతుంది. జులై 7న మరిన్ని శిక్షణ సెషన్లు నిర్వహించనుంది. ఈ రాజస్థాన్ దశ జులై 8న అజ్మీర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజ్‌లో ప్రదర్శనతో ముగియనుంది. ఈ సందర్భంగా హర్యానా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి రావ్ నర్బీర్ సింగ్ మాట్లాడుతూ భారతదేశం సర్జికల్ రోబోటిక్స్ రంగంలో గ్లోబల్ స్థాయిలో ముందుందన్నారు. హర్యానాలోని ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ కు అద్భుత భవిష్యత్తు ఉందన్నారు. ఎస్ఎస్ఐ మంత్రం 'మేడ్ ఇన్ ఇండియా' సర్జికల్ రోబోట్ యాత్ర మన దేశ సాంకేతికత, వైద్య రంగాల్లో జరిగిన ప్రగతికి ఉదాహరణ అన్నారు. ఈ యాత్ర దేశవ్యాప్తంగా వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడమే కాకుండా, టైర్ 2, టైర్ 3 నగరాల్లోని వైద్యులకు, వైద్య సంస్థలకు అత్యాధునిక సాధనాలు, శిక్షణ అందజేస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు అత్యాధునిక శస్త్రచికిత్సా పరిజ్ఞానాన్ని చేరవేయాలన్న దిశలో ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ తీసుకుంటున్న చర్యలను అభినందిస్తున్నానన్నారు. రాజస్థాన్లో 1,500 కిలోమీటర్ల పరిధిలో జరగనున్న ఈ తొలి దశలో 500 పైగా వైద్యులకు శిక్షణ, అభ్యాస అవకాశాలను అందించనున్నారని తెలిపారు. దేశంలో ప్రతి వైద్య నిపుణుడికి అధునాతన శస్త్రచికిత్స సాంకేతికతను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ చేస్తున్న ఈ ప్రయాణం గొప్ప మార్పు దిశగా ముందుకు సాగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపక ఛైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎస్ఎస్ఐ మంత్రం కేవలం మొబైల్ శస్త్రచికిత్స శిక్షణా యూనిట్ మాత్రమే కాదని, ఇది ప్రపంచ స్థాయి శస్త్రచికిత్సా విద్యను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే జాతీయ ఉద్యమం అన్నారు. ఈ యాత్రతో మన దేశంలో తయారైన సర్జికల్ రోబోటిక్స్ శక్తిని ప్రదర్శించడమే కాకుండా, ఆరోగ్య సేవలపై ఉన్న భౌగోళిక అవరోధాలను చెరిపేస్తోందని పేర్కొన్నారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు చేరుకునేందుకు దీన్ని ప్రత్యేకంగా రూపొందించామని చెప్పారు. ఇందులో అధునాతన టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఉపగ్రహ కనెక్టివిటీ ద్వారా రియల్ టైమ్ టెలి-సర్జరీలు నిర్వహించగల సామర్థ్యం కోసం పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం ఈ రోడ్‌షో డాక్టర్లకు, ఆరోగ్య నిపుణులకు ప్రత్యక్ష అనుభవం కలిగించే ఒక గొప్ప వేదికగా పని చేస్తుందన్నారు. ఇది ఒక సాంకేతిక ప్రదర్శన మాత్రమే కాదన్నారు. అధునాతన రోబోటిక్ శస్త్రచికిత్స అందుబాటులో ఉండే భవిష్యత్ దిశగా ఒక అడుగు అన్నారు. ఒక్కో నగరం ద్వారా ఒక్కో జీవితాన్ని మార్చే లక్ష్యంతో హెల్త్‌కేర్‌ను మార్చాలన్న ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ లక్ష్యాన్ని మంత్రం పునరుద్ఘాటిస్తోందని తెలిపారు. ఎస్ఎస్ఐ మంత్రం మొబైల్ యూనిట్ ను ప్రత్యేకంగా రూపకల్పన చేశామన్నారు. తద్వారా రోబోటిక్ వ్యవస్థను సురక్షితంగా తరలించేందుకు విశేషంగా రూపొందించిన ప్రవేశ ద్వారం, ర్యాంప్ కలదన్నారు. ఈ యూనిట్‌లో ఉన్న క్యాబిన్ విస్తరించవచ్చన్నారు. టెలిసర్జరీ ప్రక్రియలలో వైద్య సిబ్బందికి సౌలభ్యంగా ఉంటుందన్నారు. శస్త్రచికిత్సల సమయంలో సంపూర్ణ దృష్టి, భద్రత కోసం డ్రైవర్ క్యాబిన్ శస్త్రచికిత్సా ప్రాంతం నుంచి వేరు చేయడం ద్వారా మంత్రం యూనిట్‌లో పూర్తిస్థాయి శాంతియుతమైన, శస్త్రచికిత్సా వాతావరణం కలదన్నారు. ఎస్ఎస్ఐ మంత్రం ఆరోగ్యరంగాన్ని విప్లవాత్మకంగా మార్చాలన్న సంకల్పానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఉపగ్రహం ఆధారిత రిమోట్ శస్త్రచికిత్సలు నుంచి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్న మొబైల్ సర్జికల్ యూనిట్ల వరకు సామర్థ్యాలను నిరంతరం అభివృద్ధి చేస్తూ.. ఎస్ఎస్ఐ మొబైల్ హెల్త్‌కేర్‌కు కొత్త నిర్వచనాన్ని ఇస్తున్నామన్నారు.



## బుజ్జి బాబుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**తోట్లవల్లూరు జులై 3 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు బుజ్జి బాబు మరణించగా గురువారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజాతో పాటు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిత్యవసరాలు పంపిణీ



**పెదపారుపూడి జులై 3 మేజర్ న్యూస్:** మండలంలోని యలమర్రు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రెండు కుటుంబాలకు గురువారం మనం - వనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసరాలు, ఆర్థిక సాయం అందజేశారు. క్యాన్సర్ తో బాధపడుతున్న కంభం రాణి, కాలు విరిగి మంచానికి పరిమితమైన దగాని లాజర్ కుటుంబాలకు సుమారు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మనం - వనం సంస్థ డైరెక్టర్ పెనుమాల శ్రీనివాసరావు(పిఎస్ఆర్) యలమర్రు గ్రామ యువత చిరువోలు రాజేష్, కంభం డేవిడ్ రాజు, మెండెం రవికుమార్, రవి, మనం - వనం ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మొదటి సం.లో ఇచ్చిన హామీలను పూర్తి చేశాం



**వీరులపాడు, జులై 3, మేజర్ న్యూస్:** జుజ్జూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర అభివృద్ధి పలు సంక్షేమ పథకాలు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక నేతలతో కలిసి పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ , ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ 4000 వికలాంగులకు 6000 అందించడం జరిగిందని తెలిపారు రానున్న కాలంలో ఎన్టీఆర్ గృహ పథకం నివాస స్థలాలు రైతు భరోసా పేద ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి ఛైర్మన్ కాపా రాంబాబు, క్లస్టర్ ఇంచార్జీ భారత్ రెడ్డి, గువ్వల సత్యం, వీరబాబు, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, బూత్ కన్వీనర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సుపరిపాలన - తొలిఅడుగులో ఎమ్మెల్యే

**పామర్రు జులై 3 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పామర్రు శాసనసభ్యులు వరల కుమార్ రాజా పామర్రు టౌన్ చాట్లవానిపురంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జ్ లు ప్రతి బూత్ లో డోర్ టు డోర్ సందర్శించాలని సూచించారు. సంవత్సరకాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా చాట్లవానిపురంలో ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలోని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారరాజా తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రూట్ మ్యాప్ ప్రకటించాలి



తక్షణమే పి ఆర్ సి కమిషనర్ నియామకం చేపట్టాలి.

పెండింగ్ డిఏలను సత్వరమే చెల్లించండి

ఉద్యోగుల అసంతృప్తి అర్థం చేసుకోండి.

ప్రభుత్వం ఉద్యోగ సమస్యలపై దృష్టి పెట్టాలి

ఏపీ ఎన్జీజిఓ జేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర పురోభివృద్ధి కోసం తలపెట్టిన పారిశ్రామిక, శాస్త్ర, సాంకేతిక రంగాలలో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ ప్రకటించాలని ఏపీ ఎన్జీజీవో జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా విద్యాసాగర్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా డివి రమణ ఎన్నిక జరిగింది. ఎన్నిక అనంతరం గురువారం గాంధీ నగర్ లోని ఎన్జీజిఓ హోమ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏకగ్రీవంగా తన అభ్యర్థిత్వానికి మద్దతు పలికిన ఏపీటీఎఫ్, ఏపీ యుటిఎఫ్, ఏపీఎస్ఆర్టీసీ, ఎస్ టి యు, పి ఆర్ టి యు, పెన్షనర్స్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం, సీపీఎస్ ఉద్యోగుల సంఘం, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం, ఇంజనీర్ల సంఘం సహా ఇతర సంఘాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నానన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా వివిధ రూపాల్లో నష్టపోయిన అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో నూతన ప్రభుత్వానికి మద్దతు పలికామన్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో సైతం ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన ప్రభుత్వానికి ఏడాది కాలం సమయం ఇచ్చామని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వ మాత్రం ఉద్యోగుల సమస్యలపై నిష్క్రియాపరత్వం ప్రదర్శిస్తోందన్నారు. గత ప్రభుత్వంప్రభుత్వ ఉద్యోగులకు 27 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిందని, గత సంవత్సర కాలంలో నూతన ప్రభుత్వం 7500 కోట్ల రూపాయలు ఉద్యోగులకు చెల్లించిందన్నారు. ఇప్పటికీ మూడు డిఏలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని జూలై లో నాల్గవ డి ఏ ప్రకటించాల్సి ఉందన్నారు.కేవలం వైద్య, ఉపాధ్యాయ రంగాలలో ఉన్న పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంలోని కీలకమైన రంగాలలో ఎన్నో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, మొత్తం వాటిని భర్తీ చేయనప్పటికీ ఎంత పని ఒత్తిడిలో నైనా సరే రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటిలో కొన్ని ముఖ్యమైన సమస్యలను మరొక్కసారి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ప్రధానంగా నూతన పిఆర్సి కమిషనర్ నియామకం, డీఏల మంజూరు, సరెండర్ లీవ్ ల చెల్లింపు, పెన్షనర్లకు గత ప్రభుత్వం చేసిన నష్టాన్ని పూరిస్తూ క్వాంటం పెన్షన్ విధానంలో మార్పులు, ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ఉద్యోగుల నుంచి సేకరిస్తున్న నిధులను సరాసరి ఆసుపత్రుల ఖాతాకు జమ చేసేలా మార్పులు చేయటం, సరెండర్ లీవుల చెల్లింపు వంటి ముఖ్యమైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై సంప్రదింపులకు, ఆర్థిక ఆర్థికేతర విషయాలను చర్చించేందుకు ప్రభుత్వంలో ఒక కీలక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ప్రభుత్వం దృష్టి సారించుకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఈ నెలలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని చీఫ్ సెక్రటరీ ఇటీవల ఉద్యోగ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారన్నారు. ఏపీ జెఏసి సెక్రెటరీ జనరల్ కే ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ కు ముందు ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారికి ఓపిఎస్ విధానం అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విధానం దేశంలోని ప్రధాన రాష్ట్రాలు ఇప్పటికే అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. 2014కు ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉన్న వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన విధానాలను కొనసాగించి 7వేల అంది కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియ అమలు చేయాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలలో పారదర్శకత పాటించాలన్నారు. గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు కూడా నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచిందని, కానీ ఈ అవకాశం సహకార, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు వర్తింప చేయలేదన్నారు. వీరికి కూడా 62 సంవత్సరాలకు పదవి విరమణ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు ఇచ్చారన్నారు. పంచాయతీరాజ్ శాఖలో మాత్రం ఈ విధానం అమలు కాలేదని గుర్తు చేశారు. ఈ శాఖలో కూడా క్రమ పద్ధతిలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సత్వరమే స్పందించకపోతే ఉద్యోగ సంఘాలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో ఏపీఎన్జీజీవో ప్రధాన కార్యదర్శి డి.వి రమణ, జేఏసీ సంఘాల నేతలు రఘునాథరెడ్డి (ఎస్ టి యు), వై. శ్రీనివాసరావు (ఏపీ పిటిడి, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్), బండి శ్రీనివాసరావు (ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్), జి. హృదయ రాజు (ఏపీటీఎఫ్1938), ఎన్. చంద్రశేఖర్ (నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘం), పివి సాయికుమార్ (ఏపీ అగ్రికల్చరల్ ఎంప్లాయిస్ అసోసియేషన్), కే. రవీంద్ర (ఏపీ పంచాయతీ రాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్), సిహెచ్ శ్రీనివాసరావు (ఏపీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎన్జీవోస్ అసోసియేషన్), డి. వెంకటేశ్వర్లు (రాష్ట్ర పెన్షనర్ల సంఘం), ఏ. సాంబశివరావు (ఏపీ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్), సిహెచ్. మంజుల (ఏపీటీఎఫ్ 257), పాము శ్రీనివాసరావు (రాష్ట్ర ఖజానా ఉద్యోగుల సంఘం), వైవిడి. ప్రసాద్ (ఏపీ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్), ఆర్ఎస్. హరనాథ్ (పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్), బి. జానకి, (ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్), వేణు మాధవరావు (ఏపీ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్), టి. కృష్ణ కిషోర్ (ఏపీ ఐటిఐ అండ్ డి ఎల్ టి సి స్టాఫ్ అసోసియేషన్), బి. నరసింహులు (ఏపీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్), ఎస్. విద్య (మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘం), బి. సేవా నాయక్ (ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీస్ ఫెడరేషన్), షేక్ మహమ్మద్ జానీ పాషా (గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం), ఎ. రంగారావు (ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్), బి. వెంకటేష్ బాబు (వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం), ఎస్.ఎల్. సోమయాజులు (ఏపీ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్), వి. కృష్ణ (ఏపీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం), కె. ప్రకాశరావు (ఏపీ ప్రైమరీ టీచర్స్) తదితరులతో సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత రైల్వే రవాణానే లక్ష్యంగా జాయింట్ రైల్ బేస్డ్ ఆపరేషన్స్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్, లా అండ్ ఆర్డర్ పోలీస్, డాగ్ స్క్వాడ్ భాగస్వామ్యంతో "డ్రగ్స్ రహిత రైల్వే రవాణా" ముఖ్య ఉద్దేశ్యంతో "జాయింట్ రైల్ బేస్డ్ ఆపరేషన్"ను నిర్వహిస్తున్నామని ఐజిపి ఆకే రవికృష్ణ అన్నారు. గురువారం "ఆపరేషన్ – ఈగల్ – స్టేట్ వైడ్ రైడ్స్ ఆన్ ఒరిస్సా బౌండ్ ట్రైన్స్"లో భాగంగా ఐజిపి ఆకే రవికృష్ణ, డి సి పి సరిత, ఎస్పి కె. నగేష్ బాబు, ఏలూరు జిల్లా పోలీసులు, జి.ఆర్.పి. డిఎస్పి, సిబ్బంది, ఈగల్ అధికార్లు టీమ్ గా ఎర్పడి ఏలూరు నుండి విజయవాడ కు వస్తున్న కోరమండల్ ఎక్స్ ప్రెస్ లో తనిఖీలను పర్యవేక్షించారు. జి.ఆర్.పి. సిబ్బంది విజయవాడ వారు ట్రైన్ చెక్ చేస్తుండగా బీహార్ నుండి చెన్నై కి తరిలిస్తున్న రెండు కేజీల గంజాయిని కలిగి ఉన్న వ్యక్తిని పట్టుకొని అతని పై కేసు నమోదు చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్ లో కోరమండల్ ఎక్స్ ప్రెస్ లో 2 పాకెట్స్ గంజాయి చాక్లెట్స్ ను, తెనాలి రైల్వే స్టేషన్ లో జసీదీహ్ – తాంబరాం వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ 2 పాకెట్స్ గంజాయి చాక్లెట్స్ ను, విజయనగరం రైల్వే స్టేషన్‌లో రాయఘడ ఎక్స్ప్రెస్ పదిహేను కేజీలు గంజాయి, విజయనగరం రైల్వే స్టేషన్ లో రాయఘడ ఎక్స్ప్రెస్ నాలుగు కేజీలు గంజాయి ఇప్పటివరకు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐ.జి.పి. ఆకే రవికృష్ణ మాట్లాడుతూ తనిఖీలను రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. రైల్వే రవాణా ఆధారంగా ఏర్పడిన గంజాయి సప్లై చైన్ ను నిర్వీర్యం చేయడం, డ్రగ్స్ పై పనిచేసే అన్ని వ్యవస్థల మధ్య సమన్వయం కలుగ చేసి డ్రగ్స్ విస్తరణను నియంత్రించడమే ముఖ్య ఉద్దేశమన్నారు.



## డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర డీజీపీగా హరీష్ కుమార్ గుప్తాను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాద పూర్వకంగా కలిశారు. డిజిపి ప్రధాన కార్యాలయంలో గురువారం డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో గౌరవించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. అనంతరం ఇరువురు కాసేపు రాష్ట్రంలోని శాంతి భద్రతలపై చర్చించుకున్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999